# వైఎస్ఆర్ కడప వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 30 మే 2026




## ప్రభుత్వ బడిలో చేరండి.. ఎంఈవో

పెండ్లిమర్రి, మే 29, ప్రభాతవార్త:

బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్చండని మండల విద్యాశాఖాధికారి సుజాత అన్నారు. బడి పండగ సందర్భంగా ఎగువపల్లి జడ్పీ హైస్కూలులో హెడ్మాస్టర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈవో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ బడిలో వారి తల్లిదండ్రులు చేర్పించాలని కోరారు. ప్రభుత్వం అందించే అనేక రకాల పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలన్నారు. స్థానిక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,పాఠశాల విద్యాకమిటీ సభ్యులు, అందరూ కలిసి గ్రామంలో ప్రచారం నిర్వహించి ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.



## టిట్కో గృహాల పట్టాల పంపిణీ

యర్రగుంట్ల :మే 29 ప్రభాత వార్త :

స్థానిక ప్రొద్దుటూరు రోడ్లో గల ఇండియన్ గ్యాస్ వెనక వైపున ప్రభుత్వం నిర్మించిన టిట్కో గృహాల పట్టాలను శుక్రవారం కమీషనర్ శేష పని లబ్ధిదారులకు అందజేశారు టిట్కో సముదాయంలో 16 బ్లాక్ లకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ శేష పని తెలిపారు రెండు బ్లాకులకు సంబంధించిన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు మిగిలిన ఇళ్లను కూడా అన్ని వసతులు కల్పించిన తర్వాత అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఎంపిఎఫ్‌సీ గోదాములను పూర్తి స్థాయిలో

# వినియోగంలోకి తీసుకురావాలి

జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మే 29 ప్రభాతవార్త

రైతులకు ఉపయోగపడేలాఎంపిఎఫ్ సీ గోదాములను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం కింద బహుళ ప్రయోజన సదుపాయ కేంద్రాల గోదాముల ఏర్పాటుకు సంబంధించిన జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో నిర్మితమైన లీశినీది గోదాములను రైతులకు మరింత ఉపయోగకరంగా మార్చాలని అధికారులకు సూచించారు. రైతులు తమ పంట దిగుబడులను గ్రామస్థాయిలోనే సురక్షితంగా నిల్వ చేసుకునే విధంగా గోదాముల వినియోగంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 21 గోదాముల నిర్మాణం పూర్తయిందని, వాటిలో 17 గోదాములను ఇప్పటికే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా సంబంధిత సహకార సంఘాలకు అప్పగించినట్లు సమావేశంలో సమీక్షించారు. మిగిలిన గోదాములను కూడా త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేసుకొని, అవసరమైన సమయంలో మెరుగైన ధరకు విక్రయించే అవకాశాన్ని పొందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా, రైతుల పంట దిగుబడులను తాకట్టుగా స్వీకరించి రుణాలు మంజూరు చేసే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కడప దీదిదితీ లిమిటెడ్ ముఖ్య కార్యనిర్వహణాధికారిని ఆదేశించారు. గోదాముల నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపులను తక్షణమే పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా సహకార అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి



వెంకట సుబ్బయ్య, డిసిసిబీ సీఈవో రాజామణి, నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ విజయ విహారి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉద్యానవన శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా పరిషత్ అధికారులు, వివిధ PACS నిర్వహణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



జగన్మోహన్ రాజుకు సమస్యలు వివరిస్తున్న అంధులు

రాజంపేట, మే 29 ప్రభాతవార్త

ప్రజా దర్బార్లో వ్యక్తిగత సమస్యలే ఎక్కువగా వస్తున్నా సమస్యల పరిష్కారమే ప్రధాన ఉద్దేశం అని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్రాజు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇద్దరు అంధులు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు. వెంటనే పరిష్కరించారు. అనంతరం భూ సమస్యలు, పింఛన్ సమస్యలు, రాజంపేట పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం జగన్మోహన్ రాజుకు పలువురు మొరపెట్టుకున్నారు. ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన చమర్తి అధికారులకు ఫోన్ ద్వారా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రమణ్యం, మాజీ పట్టణ అధ్యక్షుడు టి, సంజీవరావు, రాంనగర్ నరసింహ, ఎస్కె కరీం, మన్నూరు సింగిల్ విండో డైరెక్టర్ బండారు రెడ్డిశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గాలివానకు

## నేలవాలిన అరటి చెట్లు

ముద్దనూరు, మే 29 ప్రభాతవార్త :

మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా అరటి పంటకు భారీ నష్టం వాటిల్లింది. పలుచోట్ల అరటి చెట్లు నేలవాలిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు రైతులకు అపార నష్టాన్ని మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యాన శాఖ ప్రాథమిక అంచనా వివరాల ప్రకారం అరవేటిపల్లి గ్రామంలో 17 ఎకరాలు, దేనేపల్లి గ్రామంలో 6 ఎకరాలు, భోందలకుంట గ్రామంలో 18 ఎకరాలు, గంగాదేవిపల్లి గ్రామంలో 5 ఎకరాల మేర అరటి పంట దెబ్బతిన్నట్లు హార్టికల్చర్ అధికారి మల్లేశ్వర రెడ్డి తెలిపారు. పంట నష్టం అంచనా విలువ సుమారు రూ. 23 లక్షలుగా గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు ప్రాథమిక నివేదికలను ప్రభుత్వానికి పంపించినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం సకాలంలో సహాయం అందించకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది అంజనమ్మ, కల్పన, విఆర్వోలు పాల్గొన్నారు.





# గాలీ వాన బీభత్సం

జమ్మలమడుగు, మే 29, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలో మరియు నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాల్లో గాలీ వాన బీభత్సంతో అతలాకుతలమైంది. గురువారం అర్ధరాత్రి వీచిన గాలులు, వర్షంతో ప్రజలు బెంబేలెత్తారు. గాలులకు చెట్లు, కరెంటు స్తంభాలు నేలకూలాయి. దీంతో విద్యుత్తు సమస్య తలెత్తి అంధకారంలో అల్లాడిపోయారు. నీటి సమస్య తలెత్తి ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలి వెల్లదీశారు. ఎమ్మెల్యే చొరవతో సమస్యను పరిష్కరించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకొని ఎమ్మెల్యేకి సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

లోకేష్ ప్రకటనకు మహిళల మద్దతు వెల్లువ

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ హామీకి స్వాగతం

లోకేష్ చిత్రపటానికి మహిళల పాలాభిషేకం



నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

పులివెందుల, మే 29, ప్రభాతవార్త :

మహిళల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మధు సూదన్ రెడ్డి నివాసం వద్ద మహిళలు మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. 2029 నాటికి రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కచ్చితంగా కల్పిస్తామని మంత్రి లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది మహిళలు పాల్గొని మంత్రి లోకేష్ నిర్ణయానికి మద్దతు తెలిపారు. మహిళలు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును పూర్తి స్థాయిలో అమలు చేయకపోయినా, రాష్ట్ర స్థాయిలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మహానాడులో మంత్రి లోకేష్ ప్రతిపాదించడం హర్షణీయమన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రిగా మహిళను నియమించడం ద్వారా మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవం స్పష్టమవుతోందన్నారు. అనంతరం తూగుట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే నాయకుడని, ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేర్చుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల సరోజమ్మ, తూగుట్ల గీతా కుమారి, తూగుట్ల కరుణ, లీల, సావిత్రి, లక్షీ ్మదేవి, మాజీ కౌన్సిలర్లు బోడబండ్ల పద్మావతి, షహీదా, సిద్దయ్య, బాబా తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ పై సీఎం చంద్రబాబు నుర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి

## జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేయాలి

కడప, మే 29 ప్రభాతవార్త :

జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు కల్పించి, పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ మీటింగ్ హాలులో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక వనరులు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కడప జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, లీళీలీనిలకు ప్రోత్సాహకాలు, భూకేటాయింపుల అంశాలపై జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వివిధ శాఖలకు సంబంధించిన 11,779 దరఖాస్తుల్లో 11,654 కేసులు పరిష్కరించబడగా, ప్రస్తుతం 31 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. వీటిలో ప్రధానంగా కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీలు, లీగల్ మెట్రాలజీ శాఖల కేసులు ఉన్నాయన్నారు. MSMEలకు ప్రోత్సాహకాల కింద మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పారిశ్రామిక వేత్తలకు మూలధన సబ్సిడీలు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. RCC స్పన్ పోల్స్ తయారీ యూనిట్‌కు రూ. 91.03 లక్షల సబ్సిడీ, రవాణా రంగంలో ఎస్సీ లబ్ధిదారులకు వాహనాల కొనుగోలుపై సబ్సిడీలు సిఫారసు చేశారు. రఘురామ్ PVC పైప్స్ సంస్థకు విద్యుత్ వ్యయ రీయింబర్స్‌మెంట్ కింద రూ. 3.97 లక్షలు, వడ్డీ సబ్సిడీగా రూ. 4.29 లక్షలు మంజూరు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. జిల్లాలో SIPB ఆమోదించిన భారీ ప్రాజెక్టుల పురోగతిపై కూడా సమీక్షించారు.



చింతా గ్రీన్ ఎనర్జీ, హెక్సా ఎనర్జీ, జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్, డాల్మియా సిమెంట్, శ్రీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ వంటి ప్రాజెక్టుల అమలు పరిస్థితిని పరిశీలించారు. అదేవిధంగా NREDCAP ఆధ్వర్యంలో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టులకు సంబంధించిన పెట్టుబడులు, భూసేకరణ, పనుల పురోగతిపై చర్చించారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జిల్లాలో నూతన పరిశ్రమలకు అవసరమైన ఉద్యోగాల ఎస్టాబ్లిష్మెంట్ కోసం ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో ఉపాధి కల్పన ద్వారా ఏఏ రంగానికి ఎంత ఉద్యోగ ఉపాధి అవకాశాలు అవసరం అవుతాయి అన్న వివరాలను కూడా సేకరించలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమలకు అనుమతుల మంజూరు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఎన్ఆర్ఈడీస్యాప్ ఆధ్వర్యంలో అమలవుతున్న సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టుల పురోగతిని కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. అంతకుముందు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జీఎం చాంద్ బాషా సమావేశ అజెండాలోని అంశాలను వివరించగా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమా వేశంలో డీఐఏ కోఆర్డినేటర్ రమణ, డిక్కీ కోఆర్డినేటర్ శివశం కర్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు, ఎల్ డీఎం జనార్దనం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అగ్నిమాపక శాఖ, డిటిఓ, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీఐఐసీ ప్రతినిధులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## దువ్వూరులో వడగళ్లతో కూడిన వర్షం

పిడుగు పడి గేదె మృతి



దువ్వూరు, మే 29, ప్రభాతవార్త:

మండల పరిధిలో గురువారం రాత్రి వడగళ్లతో కూడిన భారీ వర్షం పడింది. గురువారం రాత్రి 8 గంటల నుండి మొదలైన వర్షం సుమారు గంటసేపు వడగళ్లతో కూడిన వర్షం పడింది. వడగళ్లతో 20 నిమిషాలు వర్షం రావడంతో రేకులు ఉన్న ఇళ్లల్లో ప్రజలు భయపడ్డారు. అలాగే శుక్రవారం తెల్లవారుజామున చిన్నసింగన పల్లె గ్రామంలో పిడుగు పడి చాకలి వీరయ్యకు చెందిన గేదె మృతి చెందింది. దీని విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని వీరయ్య తెలిపాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. మండల పరిధిలో గురువారం రాత్రి 33.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షం వల్ల వ్యవసాయ శాఖ తరఫున ఎటువంటి పంట నష్టం జరగలేదని, ఉద్యానవన పంటల దెబ్బతిని ఉంటాయని భావిస్తున్నారు. గురువారం రాత్రి భారీ వర్షం రావడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే కొన్ని చోట్ల పిడుగులు పడడంతో ప్రజలు భయానికి గురయ్యారు. ఏది ఏమైనా గురువారం రాత్రి వడగళ్ల వాన అలాగే పిడుగులు రావడంతో ప్రజలు ఆందోళన చెందారు.

మండలానికి 280 క్వింటాళ్లు

## జీలుగలు మంజూరు

దువ్వూరు, మే 29, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కేసీ కెనాల్, గొట్టపు బావుల కింద వరి సాగు చేసే రైతులకు మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో 280 క్వింటాళ్ల జీలుగలు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. దువ్వూరు మండలానికి 280క్వింటాళ్ళు జీలుగలు మంజూరు కావడం తక్కువ అని మరికొన్ని క్వింటాళ్ల జీలగలు కేటాయించాలని వ్యవసాయ శాఖ అధికారులకు కోరమన్నారు. అలాగే 30 క్వింటాళ్ళు పిల్ల పెసరలు, 50 క్వింటాళ్ళు జనుము విత్తనాలు కూడా మంజూరు అయినట్లు తెలిపారు. ఈ పంపిణీని త్వరలో చేపడుతామని, పంపిణీ చేసే సమయంలో రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తెచ్చుకోవాలన్నారు. త్వరలో పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రకటిస్తామని తెలిపారు.

గాలివాన బీభత్సం...

## విరిగిపడిన కరెంటు స్తంభాలు

అంధకారంలో పలు గ్రామాలు

పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమైన విద్యుత్ అధికారులు, సిబ్బంది

రాజుపాళెం, మే 29, ప్రభాతవార్త:

గురువారం రాత్రి గాలివాన సృష్టించిన బీభత్సమునకు రాజుపాలెం సబ్‌స్టేషన్‌కు సరఫరా చేయు 33 కేవీ కరెంటు స్తంభాలు 8 విరిగిపడ్డాయి. దీంతో పాటు 10 గ్రామాలకు సరఫరా చేయు 35 కరెంటు స్తంభాలు నేలమట్టమయ్యాయి. కరెంటు తీగలు చెల్లా చెదురుగా, వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ లు కొన్ని చోట్ల పడిపోయాయి. విపరీతమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షంతో అనేక చెట్టు విరిగిపడడం, కరెంటు స్తంభాలు నేలకొరడంతో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. వాటిని పునరుద్ధరించే పనిలో కరెంటు అధికారులు ఏడి శిరీష, ఏఈ వేణుగోపాల్ మరియు 20 మంది సిబ్బంది శుక్రవారం ఉదయం నుండి శ్రమిస్తున్నారు. రాజుపాలెం, తొండలదిన్నె గ్రామాల మధ్యన విరిగిపడిపోయిన 33 కెవి 8 స్తంభాలను పునరుద్ధరించినట్లు ఏఈ తెలిపారు. మండల వ్యాప్తంగా 43 కరెంటు స్తంభాలు పడిపోయినట్లు దీంతో కరెంటు శాఖకు 5 నుండి 6 లక్షలు వరకు నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. పర్లపాడు పీడర్లోని వెంగళయపల్లె, సోమాపురం, అరకటవేముల, పర్లపాడు గ్రామాలకు సరఫరా చేయు 20 స్తంభాలు విరిగిపడిపోగా, వెలవలిలో నాలుగు, కూలూరు, తొండలదిన్నె గ్రామాలలో మూడు చొప్పున, గాదెగూడూరు, టంగుటూరు, కొర్రపాడు గ్రామంలో రెండు చొప్పున కరెంటు స్తంభాలు విరిగిపడిపోయాయి. వడగండ్లతో కూడిన గాలివాన సృష్టించిన బీభత్సంతో చెట్లు కరెంటు స్తంభాలు నేలకొరవడంతో గురువారం రాత్రి నుండి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో అంధకారం నెలకొన్నది. శుక్రవారం రాత్రికి అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినా మిగిలిన గ్రామాలకు కూడా పూర్తిస్థాయిలో కరెంటు పునరుద్ధరణ పనులు శనివారంనకు పూర్తి చేస్తామన్నారు. త్రాగునీరు, ఇళ్లకు ప్రత్యామ్నయంగా కరెంట్ సరఫరా చేయుటకు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.





# కార్యకర్తల కృషి వల్లే మహానాడు విజయవంతం

సిద్ధవటం, మే 29 ప్రభాతవార్త

మహానాడు, ఒక పండుగ వాతావరణంలో విజయవంతం కావడం కార్యకర్తల కృషి పట్టుదల వల్ల విజయవంతమైందని టిడిపి నేతలు తెలిపారు. సిద్ధవటం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని రాజా నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి నేతలు మాట్లాడుతూ మే, 27,28 న రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో గ్రామ శివారులోని ఉషా గార్డెన్ ఫంక్షన్ హాలులో జరిగిన మహానాడు కార్యక్రమం విజయవంతం కావడానికి కార్యకర్తల కృషి పట్టుదల వల్లే విజయవంతమైందని తెలిపారు ప్రతి ఏటా పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మహానాడు వేడుకలు జరుపుకోవడం ఆనువాయితీగా వస్తుందని ఆయన అడుగుజాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతం చేసి కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని తాతకు తగ్గ మనవడిలా యువనేత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పార్టీ కార్యకర్తలకు ఆయన సేవలు అందించడం చరిత్రలో నిలిచిపోతాయని మహానాడు కార్యక్రమానికి ఊరు వాడల టిడిపి కార్యకర్తలు తరలివచ్చి మహానాడు విజయవంతం చేయడం శుభ పరిమాణమని తెలిపారు సిద్ధవటం మండలంలోని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో ఇచ్చిన హామీ, మాచుపల్లి ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై వంతెన నిర్మాణ పనులు, సిద్ధవటం గ్రామ శివారులోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ తొలగింపు,



హై లెవెల్ వంతెనపై ఆర్డబ్ల్యూఎస్ పరిధిలోని త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు కొరకు మహానాడులో తీర్మానం చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని రాజా నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, సిద్ధవటం మాజీ సర్పంచ్ భవనాసి ఓబులయ్య టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి గంగా నంద రెడ్డి, అసెంబ్లీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు నాగభూషణం నాయుడు ఉపాధ్యక్షుడు, పార్ల శ్రీనివాసులు, బత్తల, వెంకటసుబ్బయ్య అప్పనేని ఈశ్వరయ్య నాయుడు తదితర మండల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సు బోల్తా.. పలువురికి గాయాలు

గోపవరం. మే 29. ప్రభాతవార్త.

గోపవరం మండలం పి.పి.కుంట సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం అర్ధ రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ నుంచి కడపకు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆవులను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 30 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడగా, సమాచారం అందుకున్న పోలీస్ యంత్రాంగం మరియు108 అంబులెన్సు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సకాలంలో గాయపడిన వారిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణహా ని లేదని అధికారులు తెలియజేశారు.



# కూలిపోయిన విద్యుత్ పోల్స్‌ను పరిశీలించిన ఏడి

యర్రగుంట్ల మే 29 ప్రభాతవార్త :

మండల పరిధిలోని చుట్టుపక్క ప్రాంతాలలో గురువారం ఎడుతెరిపిన వర్షాలకు గాలులకు విద్యుత్ పోల్స్ కూలిపోయాయి సమాచారం తెలిసిన వెంటనే ఏ డి.కిరణ్ కుమార్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని కూలిపోయిన పోల్స్‌ను పరిశీలించారు కూలిపోయిన వి కోడూరు ప్రాంతంలో ఐదు పోల్స్ కలమల్ల మాలపాడు లో ఐదు పోల్స్ విఎన్ పల్లి లో ఏడు పోల్స్ కమలాపురంలో 14 పోల్స్ డామేజ్ అయ్యాయని వీటి విలువ సుమారుగా 5 లక్షల రూపాయలు విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లిందని తెలియజేశారు.

# గాలివానకు విద్యుత్ అంతరాయం.

మైదుకూరు, మే 29, ప్రభాతవార్త:

మైదుకూరు నియోజకవర్గ పరిధిలో బెస్తవారం సాయంత్రం ఉరుముల మెరుపులతో వీచిన అధిక గాలులకు వర్షానికి మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో దాదాపు రూ.1.05కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు అధికారులు పేర్కొన్నారు. నియోజకవర్గం లో మండలాల వారీగా మైదుకూరు 32 లక్షలు, ఖాజీపేట 30లక్షలు ,దువ్వూరు 28లక్షలు,చాపాడు 15లక్షలు వీటికి సంబంధించి మరమ్మతులు యుద్ధప్రాతిపదకన చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. మొదటగా అన్ని గ్రామములలో లైటింగ్,త్రాగు నీరు కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పంట పొలాలలో దెబ్బతిన్న ప్రతి విద్యుత్ పోలు అతి త్వరగా మార్పు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని మైదుకూరు సబ్ డివిజన్ అధికారి జె.శ్రీకాంత్ ప్రకటనలో తెలిపారు.

# పెట్రోల్ లేక ఇబ్బంది పడుతున్న వాన దారులు

కలసపాడు, మే 29 ప్రభాతవార్త:

మండలంలోని పెట్రోల్ బంకులలో పెట్రోల్ లేక చాలా ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కానీ బ్లాకులో అమ్ముకుంటున్న దళారులు మాత్రం ఖాళీగా తెచ్చి భారీగా అమ్ముకుంటున్నారన్నారు. లీటరు 130 నుంచి 135 దాక అమ్ముకుంటున్నా రని కానీ వాహనదారులు మీరు ఎక్కడి నుంచి తెప్పిస్తున్నారని అడిగితే మాట దాటేస్తూ ఉన్నారున్నారు. ఇప్పటికైనా బంకు యజమానులు పెట్రోల్ తెప్పించి వాహనదారులకు సమిష్టిగా ఉంచాలని అంతేకాకుండా పెట్రోల్ బంకులలో త్రాగునీరు బాత్రూములు ఉండేలా చేయాలని, వాహనదారులు ఆడ మగవారు ఇబ్బంది పడుతున్నామన్నారు. అధికారులు పట్టించుకోని పెట్రోల్ తెప్పించే ఏర్పాటు చేయాలని కోరారు.

# వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కోటపాటి పెంచలయ్య నియామకం

సిద్ధవటం మే 29 ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోగా వైఎస్ఆర్సీపీ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కోటపాటి పెంచలయ్య స్పష్టం చేశారు. సిద్ధవటంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలకిచ్చిన నవరత్నాలను 100 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. తనపై నమ్మకం ఉంచి తనకు వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించిన అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డికి, రాజంపేట, కడప ఎంపీలు మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డికి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు కు, కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డికి, కడప మాజీ మేయర్, సీఈసీ సభ్యులు కొత్తమద్ది సురేష్ బాబు కు, నియోజకవర్గ వైసీపీ నాయకులు మేడా మధుసూదన్ రెడ్డి, ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్యవైశ్యులపై పంచ్ ప్రభాకర్ వ్యాఖ్యలు ఖండించిన ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు

## త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని వెల్లడి

ప్రొద్దుటూరు అర్బన్ , మే 29, ప్రభాతవార్త :

సోషల్ మీడియా యాక్టివిస్టు పంచ్ ప్రభాకర్ ఆర్యవైశ్య కులస్తులపై, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు టీజీ వెంకటేశ్, టీజీ భరత్‌లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో సామాజిక విభేదాలు సృష్టించేలా ఉన్నాయని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వాసవీ సేవా దళ్, అవోపా, ప్రొద్దుటూరు వాసవీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య పిలుపు మేరకు మహాసభ ఉపాధ్యక్షులు వంకదారి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సామాజిక వర్గాల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేయడం ఇటీవల పెరిగిపోయిందన్నారు. అభిప్రాయ స్వేచ్ఛ పేరుతో వ్యక్తులపై, కులాలపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సమాజానికి మంచిది కాదన్నారు. ముఖ్యంగా ఆర్యవైశ్య సమాజానికి చెందిన ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం వెనుక దురుద్దేశం ఉన్నట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. టీజీ వెంకటేష్, టీజీ భరత్‌లు వ్యాపార, సామాజిక, రాజకీయ రంగాల్లో సేవలు అందిస్తున్న వ్యక్తులని, వారిపై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా సమాజాన్ని అవమానించాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఇటువంటి వ్యాఖ్యలు ఆర్యవైశ్య సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరించే వారిపై ప్రభుత్వం, పోలీసు శాఖ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిని ఉపేక్షిస్తే భవిష్యత్తులో మరింత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. పంచ్ ప్రభాకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఉదయం ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు సీవీ జయలక్ష్మి, జొన్నలగడ్డ రామచంద్ర ప్రకాష్, టంగుటూరి మారుతీ ప్రసాద్, చిప్పగిరి ప్రసాద్, కాకుమాని ఆనంద్, కామిశెట్టి బాబు తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. అలాగే వివిధ ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, వాసవీ సేవా సంస్థల సభ్యులు, వ్యాపారవేత్తలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# డంపింగ్ యార్డ్ కోసం స్థలం పరిశీలించిన అధికారులు



యర్రగుంట్ల : మే 29 ప్రభాతవార్త :

మున్సిపాలిటీకి డంపింగ్ యార్డ్ ఒక కలగా మిగిలిపోయింది అనుకున్న సందర్భంలో పట్టణంలోని చెత్తాచెదారం ప్లాస్టిక్ వస్తువులు ఎక్కడ వేయాలో అధికారులు సతమవుతున్నారు ఎన్నో సందర్భాలలో డంపింగ్ యార్డ్ స్థల సేకరణకు పోగా చుట్టుపక్కల గ్రామాల లో ఉండే రైతులు మా ప్రాంతంలో డంపింగ్ యార్డ్ వద్దు అంటూ అడ్డుపడేవారు అధికారులు విను తిరిగి వచ్చిన కాలాలు ఎన్నో ఉన్నాయి కానీ ఇప్పుడు య ర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేష పని డంపింగ్ యార్డ్ కలగా ఉండిపోతాదేమో అనుకున్న ప్రజలకు ఆయన డంపింగ్ యార్డ్ కోసం ఎంతో కష్టపడి ఎన్నో సందర్భాలలో అధికారుల దగ్గర నాయకుల దగ్గర ఈ విషయంపై ప్రస్తావించి ఆఖరికి డంపింగ్ యార్డ్ కొరకు స్థల పరిశీలనకు ఒక అడుగు ముందుకు వేయగలిగారు ఈ స్థల పరిశీలనకు జమ్మలమడుగు ఆర్డీవో శిరీష యర్రగుంట్ల తాసిల్దార్ అమరేశ్వరి మున్సిపల్ కమిషనర్ శేషపాణి కలిసి తుమ్మలపల్లె సమీపంలోని ల్యాండ్‌ను పరిశీలించారు.

# ప్రభుత్వ ఐటీఐలో జూన్ 2న ప్రాంగణ ఎంపికలు

ఎడ్యుకేషన్ మే 29 ప్రభాతవార్త :

కడప స్థానిక ప్రభుత్వ డి.యల్.టి.సి/ఐ.టి.ఐ. కళాశాలలో జూన్ 2వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ఐటీఐ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు (క్యాంపస్ డ్రైవ్) నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్ ఎం. జ్ఞానకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఎల్ అండ్‌టీ (బెంగళూరు), రానే టెక్నాలజీస్, సిస్కాల్ స్టీల్ స్ట్రక్చర్స్, అమరరాజా గ్రూప్, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్, కియా అనుబంధ సంస్థలు, పానసోనిక్, ఎమ్.ఆర్.ఎఫ్ టైర్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి. ఎంపికైన వారికి ఆకర్షణీయమైన జీతంతో పాటు ఓవర్ టైమ్, మెడికల్ అలవెన్సులు ఉంటాయి. అని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఫోటో, రెజ్యూమ్‌తో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

# కడుపు నొప్పితో మనస్తాపం.. మహిళ ఆత్మహత్య...

ముద్దనూరు, మే 29 ప్రభాతవార్త :

మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన కుంచెపు భారతి (37) కడుపు నొప్పితో బాధపడుతూ మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు, భారతి గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో ఈ నెల 28వ తేదీన ఇంట్లో ఉన్న "సౌభాగ్య పౌడర్" సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ముద్దనూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతురాలి తండ్రి వల్లెపు చిన్న సుబ్బారాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

# రైతు సేవా కేంద్రాన్ని ఒంటిమిట్టలోకి మార్పు చేయాలి

రైతు మామిళ్ళ. ఈశ్వరయ్య

ఒంటిమిట్ట మే 29 ప్రభాతవార్త

ఒంటిమిట్ట గ్రామానికి చెందిన మామిళ్ళ. ఈశ్వరయ్య అనే రైతు సదరు మండలం కొత్త మాధవరం గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని ఒంటిమిట్టలోకి మార్చాలంటూ ఈనెల 25.05.2026 సంవత్సరంలో మండల వ్యవసాయ అధికారిని మంజుల రాణికి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం కార్యాలయానికి వెళ్లి వ్యవసాయాధికారినితో సంప్రదించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయాధికారినితో మాట్లాడుతూ కొత్త మాధవరం లోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయక సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని వ్యవసాయ రంగంలో తగిన విధంగా రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు సిబ్బంది కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా క్రొత్త మాధవరంలో చేనేత కార్మికులే నివసిస్తున్నారని వ్యవసాయం చేసే రైతులు ఎవరూ లేరన్నారు. ఒంటిమిట్టలో నివాసముంటున్న ప్రజలు కేవలం రైతాంగంతో ఆధారపడి ఉన్నారని దాదాపు 80 శాతం మంది రైతులేనన్నారు. కావున వారిని దృష్టిలో ఉంచుకొని రైతుల యోగక్షేమాలు కోరి ఒంటిమిట్ట గ్రామము రైతాంగంతో ముడిపడి ఉన్నందున కొత్తమాధవరంలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని ఒంటిమిట్టకు మార్చాలని స్పష్టం చేశాడు. మండల రైతన్నల సమస్యలు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత రాష్ట్ర ప్రభుత్వము 2025 వ సంవత్సరంలో చేసిన హేతుబద్ధీకరణ ఆధారంగా ఒంటిమిట్ట రెవెన్యూ గ్రామానికి గాను అదే మండలం కొత్త మాధవరం నందు ఉద్యాన సహాయకులను, అదేవిధంగా అదే మండలం సాలాబాదు గ్రామంలో వ్యవసాయ సహాయకులను నియమించడం జరిగిందన్నారు. ఈ కేటాయింపు అనుసరించి ఉద్యోగుల నియామకం జరిగిందని వ్యవసాయాధికారినికి తెలియజేస్తూ అర్జీలో పేర్కొన్నాడు. ఒంటిమిట్టలో ఉన్న రైతులకు ఉపయోగపడని కొత్త మాధవరంలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని ఒంటిమిట్టలో ఏర్పాటు చేయాలంటే మరల ప్రభుత్వం నుంచి హేతుబద్దీకరణలో మార్పు చేస్తే మండల కేంద్రమైన ఒంటిమిట్టలో రైతు సేవా కేంద్రాన్ని మార్చడానికి సాధ్యపడుతుందని తెలియజేశాడు.



# వెంకప్పకోటను సమస్యల రహిత గ్రామంగా తీర్చడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు

మదనపల్లె, మే 29 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని వెంకప్పకోటను సమస్యల రహిత ఆదర్శగ్రామంగా తీర్చడమే లక్ష్యమంటూ, గ్రామస్థాయిలోనే రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు తెలిపారు. శుక్రవారం వెంకప్పకోట గ్రామంలో ఒకనెల–ఒక నియోజకవర్గం–నాలుగు సందర్శనలు కార్యక్రమం రెండవ విడతలో కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణిలు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల ఒక నియోజకవర్గంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు విడతల్లో గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి శాశ్విత పరిష్కారం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. నాలుగు విడతల్లో పూర్తిస్థాయి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా భూ సమస్యలు, వారసత్వ మ్యుటేషన్లు, 22–ఏ సమస్యలు, డాటెడ్ ల్యాండ్స్ సమస్యలు, గ్రామానికి సంబంధించిన సమస్యలు నమోదు చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకొంటొందన్నారు. అధికారులు గ్రామాలకు వచ్చి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించడం సుఫరిపాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్, విద్య, వైద్య, వ్యవసాయం, హార్టికల్చర్, గృహనిర్మాణం, డ్వామా తదితర శాఖల అధికారులు పాల్గొని గ్రామంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఇన్‌చార్జ్ తహశీల్దార్ వెంకటస్వామి, ఎంపిడిఓ తాజ్‌మస్రూన్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం అమలుపై ఉసెత్తని టిడిపి

## మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు మే 29 ప్రభాతవార్త

గత రెండు రోజులు జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం అమలుపై ఇలాంటి ప్రణాళికల ఊసే లేదని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి విమర్శించారు. శుక్రవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్తుపై చర్చించాల్సిన వేదికగా కాకుండా రాజకీయ విమర్శల సభగా మారిపోయిందన్నారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ కార్యక్రమాల స్థితిగతులు, అభివృద్ధి ప్రణాళికలు వంటి కీలక అంశాలపై టిడిపి నాయకత్వం స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. సభ మొత్తం స్వీయ ప్రశంసలు, ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు, విమర్శలకే పరిమితమైందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ మాట్లాడటమే ప్రధాన అజెండాగా కనిపించిందని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చ జరగాల్సిన సమయంలో"గొడ్డలి పార్టీ" వంటి పదజాలం ఉపయోగించడం టిడిపి రాజకీయ వైఖరిని బయటపెట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాల కంటే రాజకీయ దాడులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం మహానాడు స్థాయిని తగ్గించిందన్నారు. మహానాడుకు టిడిపి శ్రేణుల నుంచే ఆశించిన స్పందన కనిపించలేదని ఆయన ఆరోపించారు. ఉదాహరణకు ప్రొద్దుటూరు లో హాజరు సంఖ్యలు ఎక్కువగా చూపించేందుకు కార్డుల స్కానింగ్‌పై దృష్టి పెట్టారని, క్లస్టర్ల వద్ద కనిపించిన వారిలో చాలామందిని ప్రత్యేకంగా తీసుకువచ్చినట్లుగా సమాచారం ఉందన్నారు. ప్రజల్లో టిడిపిపై నమ్మకం తగ్గిపోవడం వల్ల సహజసిద్ధమైన ఉత్సాహం కనిపించలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని టిడిపి ప్రకటించడం రాజకీయ ప్రచారంలో భాగమేనని రాచమల్లు అన్నారు. మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రారంభం నుంచే కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు. మహిళా సాధికారత కోసం వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు,



మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యత ప్రజలకు తెలుసని చెప్పారు. ఇప్పుడు అదే అంశాన్ని టిడిపి కొత్త హామీగా ప్రచారం చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శించారు. ఇక దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కు భారత రత్న ఇవ్వాలని చంద్రబాబు ప్రతి మహానాడులో తీర్మానం చేయిస్తారని, కానీ అది కార్యరూపం దాల్చదని విమర్శించారు. ఇది చంద్రబాబు తీరకూడదని కోరుకునే కోరిక అని స్పష్టం చేశారు. మొత్తం మీద టిడిపి ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేస్తే, మహానాడు పేరుతో పార్టీనే మోసం చేసుకుందని తెలిపారు.

# అకాల వర్షాలతో దెబ్బ తిన్న అరటి రైతులు

## ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలి

## సిపిఐ నేత వెంకట రాములు

పులివెందుల, మే 29, ప్రభాతవార్త :

అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా తీవ్రంగా నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం వేంపల్లి, వేముల, లింగాల మండలాల్లోని నందిపల్లె, మీది పెంట్ల, రాచకుంటపల్లె, భూమయ్యగారిపల్లి, మురారిచింతల, బోనాల, ఇప్పట్ల తదితర గ్రామాల్లో అకాల వర్షాలకు నేలకొరిగిన అరటి తోటలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట రాములు మాట్లాడుతూ, గతంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన యుద్ధాల ప్రభావంతో మార్కెట్‌లో అరటి ధరలు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఇప్పుడు పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు, గాలుల కారణంగా అరటి చెట్లు కూలిపోవడం, గెలలు విరిగిపోవడంతో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. పులివెందుల ప్రాంతంలో వేల ఎకరాల్లో అరటి సాగు జరుగుతోందని, ప్రస్తుతం భారీగా పంట నష్టం సంభవించిందని పేర్కొన్నారు. ఎంతో కష్టపడి సాగు చేసిన పంట చివరి దశలో నష్టపోవడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాన్ని అంచనా వేయడంలో ప్రభుత్వ యంత్రాంగం జాప్యం చేస్తోందని విమర్శించిన ఆయన, వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తక్షణ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అరటిపండుకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి, క్వింటాకు రూ.15 వేల చొప్పున కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం, జకరయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



దెబ్బ తిన్న అరటి పంటను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

# తప్పులు లేని ఓటరు జాబితా రూపొదించడమే లక్ష్యం

మదనపల్లె, మే 29 ప్రభాతవార్త :

జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితా రూపోందించడమే లక్ష్యం కావాలని, జూన్ 15నుంచి జులై 14వరకు జిల్లా వ్యాప్తంగా ఇంటింటా సర్వే నిర్వహించి 18 ఏళ్ళు పూర్తియిన యువత ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాలను పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరం అన్నారు. జూన్ నుండి నెల రోజులు పాటు ఏఈఓలు, బిఎల్‌ఓలు, డిఈఓలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటింటా సర్వే నిర్వహించి ప్రతి కుటుంబాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు. ఓటర్లగా నమోదు చేయడంతో పాటు ఫోటోమార్పులు, చిరునామా మార్పులు, కుటుంబ మార్పులు నవీకరించనున్నట్లు తెలిపారు. అదే విధంగా మరణించిన ఓటర్ల పేర్లు తొలగింపు, బహుళ ఓటర్ల కార్డులు తొలగింపు చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమిక ఓటరు జాబితా సిద్దమైన అనంతరం జూలై 21వ తేది నుంచి సెప్టెంబర్ 18 వరకు అభ్యంతరాలు, సవరణలు, క్లెమ్స్‌లు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జలధార కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం

కలికిరి, మే 29, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జలధార కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి శివన్నారాయణ హాజరై ప్రసంగించారు. ప్రాజెక్టు జలధార ముఖ్య ఉద్దేశం ప్రస్తుతం జిల్లాలో గల బీడు భూములను సాగులోకి తీసుకొని రావడం అని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 3272 చెరువులు ఉన్నాయని మరియు ఈ చెరువులను జలధార కార్యక్రమం ద్వారా నీరు నింపడం జరుగుతుందని అలాగే నీరు నింపిన తరువాత చెరువుల చుట్టుకారం గల బోర్‌వెల్స్‌లో వాటర్ రీచార్జ్ అవుతుందన్నారు. ఈ ఏడాది ఎలినినో ప్రభావం ఉంటుందని కావునా ఎట్టి పరిస్థితుల్లో బోర్‌వెల్ కింద వరి వేయకూడదన్నారు. జిల్లా ఉద్యాన అధికారిణి శ్రీమతి సుభాషిణి మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 83000 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయని మరియు ఈ ప్రాజెక్టు జలధార కింద ఈ ఏడాది కొత్తగా 15వేల హెక్టార్లు ఉద్యాన పంటలు సాగు లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లా పశుసంవర్ధక అధికారి గుణశేఖర పిళ్లై మాట్లాడుతూ పశు సంవర్ధకశాఖ ద్వారా 75% రాయితీతో గడ్డి విత్తనాలు మరియు 50% రాయితీతో గడ్డి విత్తనాలు మరియు 50% రాయితీతో చాప్ కటర్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పాడి రైతు తప్పకుండా పశువులకి బీమా చేసుకోవాలని తెలిపారు. కేవీకే శాస్త్రవేత్తలు డా.శ్రీనివాస్, డా.సోమశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు మరియు వాయల్పాడు ఏడీఏలు మరియు ఆరు మండలాలకు సంబంధించిన వ్యవసాయాధికారులు, పీలేరు ఉద్యానశాఖాధికారి మరియు వ్యవసాయ విస్తరణాధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# జై భవాని సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

పులివెందుల, మే 29, ప్రభాత వార్త :

పట్టణంలో జై భవాని సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక దాతలు, వ్యాపారులు, సేవాభావం కలిగిన ప్రజలు సహకరించాలని నిర్వాహకులు కోరారు. సంఘం ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు, నగదు రూపంలో విరాళాలు స్వీకరిస్తున్నారు. భక్తులకు కనీసం ఐదు రోజుల పాటు భోజన వసతి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహాయం అందించదలచిన దాతల కోసం విరాళాల వివరాలను ప్రకటించారు. రూ.7000, రూ.6000, రూ.5000, రూ.4000, రూ.3000 వంటి విభాగాల్లో విరాళాలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. అన్నదానం మహాదానం అనే భావనతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రజల సహకారంతో సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని సంఘ సభ్యులు తెలిపారు.



# చినుకుల్లోనూ మెరుపులీనుతూ..



సీజన్ ఏదైనా.. ముఖం అందంగా మెరవాలనుకుంటాం. అయితే ఈ వర్షాకాలంలో తడిసినప్పుడు మేకప్ కరుగుతుంది. ముఖమంతా ప్యాచ్‌లుగా కనిపించడంతో ఇబ్బందిగా అనిపిస్తుంది. అలాకాకుండా ఉండాలంటే మేకప్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలంటున్నారు నిపుణులు.

చర్మాన్ని ఈ సీజన్‌లో పొడారనివ్వకుండా జాగ్రత్తపడాలి. వాతావరణం చల్లగా ఉందంటూ నీటిని తీసుకోకుండా ఉండకూడదు. శరీరానికి కావాల్సినంత నీటిని అందించాలి. అప్పుడే చర్మం ఆరోగ్యంగా తేమగా ఉంటుంది. ఇక మాయిశ్చరైజర్ విషయానికొస్తే మిగతా కాలాల్లో వాడే దానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఇది ముఖాన్ని జిడ్డుగా మారుస్తుంది. ఆ తరవాత ముఖంపై వేసే మేకప్‌నూ ప్రభావితం చేస్తుంది. బదులుగా నాణ్యమైన, నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ను ఎంచుకుంటే సరి. ఇది మేకప్‌కు మంచి బేస్ అవుతుంది.

చినుకులు పడినప్పుడు కూడా ముఖంపై ప్యాచెస్‌లా కనిపించనివ్వదు. మస్కారా కూడా వాటర్‌ప్రూఫ్ అయితేనే మేలు. కళ్లకు పెట్టిన వెంటనే త్వరగా ఆరుతుంది. తడికి కరగకుండానూ ఉంటుంది. మేకప్ తీసేయాలనుకున్నప్పుడు గులాబీనీళ్లలోనో కొబ్బరినూనెలోనో ముంచిన దూదితో తేలికగా శుభ్రం చేయొచ్చు.

**పౌడర్ ఆధారితంగా...** ముఖ చర్మం మృదువుగా మెరిసేలా కనిపించడానికి ముందుగా వేసే ప్రైమర్ విషయంలో మ్యాట్ ఫినిష్ ఇచ్చేదాన్ని ఎంచుకోవాలి. మేకప్ చెరిగిపోకుండా ఇది నిలపగలుగుతుంది. అలాగే మేకప్‌లో క్రీమ్స్ వినియోగంకన్నా పౌడర్ వాడితే మంచిది. ఈ సీజన్‌లో లైట్ వెయిట్ లిక్విడ్ ఫౌండేషన్‌లో ముందుగా కొంచెం వదులుగా ఉండే పౌడర్ కలుపుకోవాలి. మందపాటి ఫౌండేషన్ బ్రష్‌తో తేలికపాటిలేయర్స్‌గా అప్లై చేయాలి. ఈ విధానంలో ముఖం తడిసినా ప్యాచెస్‌లా కనిపించదు. స

**తక్కువగా....** లిప్‌స్టిక్ గ్లాసీగా కనిపించేది కాకుండా మ్యాట్ లుక్ ఇచ్చేది తీసుకోవాలి. అనుకోకుండా చినుకుల్లో తడిసినప్పుడు ఇది చెరగకుండా, పెదవులకు న్యూట్రల్ టింట్ ఇస్తుంది. ఎక్కువ సమయ తాజాగా కనిపించేలానూ చేస్తుంది. అంతేకాదు, వర్షాకాలంలో ఎంత తక్కువ మేకప్ వేస్తే అంత మంచిది. చెక్కిళ్లు, గడ్డం, ముక్కు చివర, కనుబొమల మధ్య మానరతం వాటర్‌ప్రూఫ్ కన్సీలర్‌ను బ్రష్‌తో కాస్తంత హైలైట్ చేయగలిగితే చాలు. చివరగా మేకప్ సెట్టింగ్ స్ప్రే తప్పనిసరి. ఇది మేకప్ కరగకుండా కాపాడుతుంది. చినుకుల్లోనూ మెరిసే మోము సొంతమవుతుంది. □

# బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డికి ఘనంగా వీడ్కోలు

## పట్టణ ప్రగతిలో చెరగని ముద్ర.. రూ.200 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు

## శాలువాలతో ఘనంగా సత్కరించిన అధికారులు, ప్రజా సంఘాల నాయకులు

**బద్వేల్ అర్బన్, మే 29 (ప్రభాతవార్త):**
బద్వేల్ మున్సిపల్ కమిషనర్‌గా సుదీర్ఘ సేవలందించి సెలవు పై వెళ్తున్న వాకమల్ల వెంకట నరసింహారెడ్డికి పట్టణంలో ఘనంగా వీడ్కోలు పలికారు. దాదాపు ఒక సంవత్సరం 9 నెలల పాటు ఆయన బద్వేల్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బద్వేల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కమిషనర్ నరసింహారెడ్డి తన పదవీ కాలంలో ప్రముఖుల సహకారంతో దాదాపు రూ.200 కోట్ల ప్రత్యేక నిధులను బద్వేల్ మున్సిపాలిటీకి రప్పించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నిధులతో పట్టణవ్యాప్తంగా విస్తృతంగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారు. అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. మున్సిపల్ సేవల నిర్వహణ కోసం కొత్త ట్రాక్టర్లు, జెసిబి వంటి అనేక రకాల యంత్రాలను అందుబాటులోకి తెచ్చారు.

### ఆదర్శవంతమైన పాలన

పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణ, డ్రమ్స్ ఏర్పాటు మరియు నిరంతర నీటి సరఫరా వంటి ప్రాథమిక వసతుల కల్పనలో కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. ప్రజలకు ఎక్కడా, ఎటువంటి ఆటంకాలు కలగకుండా మున్సిపల్ సేవలను నేరుగా ఇంటింటికీ చేర్చడంలో ఆయన విజయం సాధించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బద్వేల్‌లో అత్యుత్తమ పౌర సేవలు అందించినందుకు గానూ ప్రజలు, అధికారులు ఆయన సేవలను ముక్తకంఠంతో అభినందించారు.

### తరలివచ్చిన ప్రముఖులు

ఈ వీడ్కోలు కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్, మానవతా సంస్థ అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్. ప్రసాద్, గానుగ పెంట హనుమంతరావు, ఇంచార్జ్ కమిషనర్, మున్సిపల్ డి.ఈ,ఎఈలు సిబ్బంది మరియు వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కమిషనర్ నరసింహారెడ్డి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన భావి జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి స్థానిక ప్రముఖులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పలువురు సహకారంతోనే దాదాపు 200 కోట్లు నిధులు తెప్పించగలిగామని ఇప్పటికీ దాదాపు సుమారుగా సిసి రోడ్లు డ్రైన్స్ పూర్తయ్యాయన్నారు, మున్సిపాలిటీ ఇంతటి డెవలప్మెంట్ కు నాకు సహకరించిన అధికారులకు మరియు పలువురు సిబ్బందికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, తాము సెలవులపై వెళ్లడం జరుగుతుందన్నారు, బద్వేల్ ప్రాంత ప్రజల సేవలు ఎప్పటికీ మరువలేని అన్నారు, అనంతరం పలువురు అధికారులకు నాయకులకు మీడియా సోదరులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం కమిషనర్ సేవలను బద్వేల్ పట్టణ అభివృద్ధికి వారు అందించిన సహకారాన్ని సహోద్యోగులు సిబ్బంది కొనియాడారు, అనంతరం ఆర్డీవో తో పాటు పలువురు మున్సిపల్ కమిషనర్ అందించిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కె వి సుబ్బారావు, కాంట్రాక్టర్ ప్రవీణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, పార్థ సారథి, పల్లె సుబ్బారెడ్డి, దుద్దుకూరు సత్యనారాయణ, పెద్దిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి నాన్నబాల వెంకటేశ్వర్లు గురుమూర్తి రియు మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజా సంఘాల నాయకులు, మీడియా సోదరులు తదితరులు పాల్గొన్నారు.







## ఆలయానికి వితరణ

**పీలేరు మే 29 ప్రభాతవార్త:**
స్థానిక చిత్తూరు రోడ్డులోని కరెంట్ సబ్ స్టేషన్ వద్ద వెలసిన పీలేరు గ్రామదేవత శ్రీ ఎల్లమ్మ తల్లి వారికి నిర్మిస్తున్న నూతన ఆలయ నిర్మానానికి ఇరువురు భక్తులు శుక్రవారం నగదును వితరణగా ఇచ్చారు పీలేరు మోడల్ కాలనీకి చెందిన రఘునాధ, లోకేశ్వరి దంపతులు ఒక లక్ష రూపాయలను, అలాగే కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం దణ్ణవాడ గ్రామానికి చెందిన గురు విష్ణు కుమార్ రెడ్డి, దివ్యకళ దంపతులు పదివేల రూపాయలను ఆలయ కమిటీ వారికి అందచేశారు. ఆలయ కమిటీ చెర్మన్ దేవిరెడ్డి వెంకటరమణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులు స్వచ్చందంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి వితరణగా నగదును ఇవ్వడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. గుడి నిర్మాణంలో మిగతా భక్తులు కూడా తమకు తోచిన సహాయాన్ని ఇచ్చి గుడి నిర్మానానికి తోడ్పాటు అందించాలని కోరారు.

# సహజంగా పరిమళిద్దాం..



పార్టీ, ఫంక్షన్ ఉంటే చాలు, అందంగా ముస్తాబు అయిపోతాం. తాజాదనం కోసం పెర్ఫ్యూమ్స్ వాడేస్తాం. అయితే వాటిల్లోని రసాయనాల కారణంగా కొన్నిసార్లు దుస్తులు పాడయ్యే అవకాశం ఉంది. అలా జరగకూడదంటే ఈ సహజ నూనెలు వాడాల్సిందే..

**లావెండర్..** ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. లావెండర్ ఆయిల్ నరాలను శాంతపరచి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి సాయపడుతుంది.

**పెప్పర్‌మింట్..** ఈ నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా దీన్ని పెర్ఫ్యూమ్‌గా వాడుకుంటే రోజంతా ఆహ్లాదంగా దీన్ని పెర్ఫ్యూమ్‌గా వాడుకుంటే, రోజంతా ఆహ్లాదంగా ఉంటుంది.

**గంధం నూనె..** చందనం శీతలీకరణ గుణాలకు అనుగుణంగా ఉంటుంది. చర్మ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన గంధపు ఎసెన్షియల్ ఆయిల్‌ను పెర్ఫ్యూమ్‌గానూ ఉపయోగించవచ్చు. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి తాజాదనాన్ని అందిస్తుంది. రోజ్ ఎసెన్షియల్ ఆయిల్.. ఉత్తేజపరిచే సువాసనను కలిగి ఉంటుంది. ఇది యాంటీ

# స్టీల్ సబ్బు

ఉల్లిపాయలు కోసినా, చేపలకి మసాలా పట్టించినా, వెల్లుల్లి దంచినా ఆ వాసన మన చేతుల నుంచిఒ పట్టాన పోదు. ఆ నీచు వాసన పోగొట్టుకోవడానికి సాధారణ సబ్బుతో రుద్దుతాం ఆ వాసన తినేటప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. మరి దీనికి పరిష్కారం లేదా అంటే? ఎందుకు లేదు స్టీల్ సోప్ ఉందిగా. ఈ సబ్బుని ప్రత్యేకమైన స్టెయిన్‌లెస్‌స్టీల్‌తో తయారుచేసింది. ఈ సబ్బుతో చేతుల్ని రుద్దినప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి వంటివాటిలో ఉండే ఘాటైన



సల్ఫర్ మూలకాలని గ్రహించి మన చేతులు దుర్వాసనలు రాకుండా అడ్డుకుంటుంది. □

# పోషకాల మునగాకు రుచులు

తోటకూర, పాలకూర వంటివి తరచూ తింటాం కానీ..మునగాకును పెద్దగా పట్టించుకోం. నిజానికి ఇది పోషకాల గని, ఔషధాల నిధి. బలాన్నిస్తుంది, రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఈ కాలంలో వచ్చే అనారోగ్యాల నుంచి కాపాడుతుంది. అంత మంచి మునగాకుతో ఈ వెరైటీలు చేసి చూడండి. !

## థోరన్..

**కావలసినవి :** మునగాకు-4 కప్పులు, కొబ్బరి తురుము- కప్పు, ఉల్లిపాయ ముక్కలు- కప్పున్నర, ఉప్పు-రుచికి సరిపడా, ఆవాలు, జీలకర్ర, పసుపు, వెల్లుల్లి తరుగు- చెంచా చొప్పున, నూనె-2 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి-3, కరివేపాకు-2 రెబ్బలు.



**తయారీ :** మునగాకునుకడిగి నీళ్ల లేకుండా వడకట్టాలి. మిక్సీ జార్‌లో కొబ్బరి తురుము, అరకప్పు ఉల్లిముక్కలు, పసుపు, వెల్లుల్లి తరుగు, ఎండుమిర్చి వేసి గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. ఆవాలు వేయాలి. అవి చిటపట లాడతున్నప్పుడు జీలకర్ర, కరివేపాకు, మిగిలిన ఉల్లిముక్కలను జోడించాలి. అవి కాస్త వేగాక.. మునగాకు, ఉప్పువేసి మగ్గనివ్వాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ.. పది నిమిషాల తర్వాత కొబ్బరి మిశ్రమం జత చేయాలి. ఇంకో ఏడు నిమిషాల తర్వాత దించేస్తే.. ఘుమఘుమలాడే 'మునగాకు థోరన్' సిద్ధం.

## మునగ మఖానా...

**కావలసినవి :** ఫుల్ మఖానా- కప్పు, మునగాకు పొడి-టేబుల్ స్పూన్, నెయ్యి-రెండు చెంచాలు, ఛాట్ మసాలా-అర చెంచా, ఉప్పు-రుచికి సరిపడా.

**తయారీ :** కడాయిలో ముఖానాను కలియ తిప్పుతూ సన్న సెగ మీద వేయించాలి. నాలుగైదు నిమిషాల తర్వాత ఒకటి చేతిలోకి తీసుకుని నొక్కిచూడండి. సాగకుండా విరిగితే చక్కగా వేగినట్లు. వీటిని గిన్నెలోకి తీసి..అదే కడాయిలో నెయ్యి, మునగాకు పొడి, ఛాట్ మసాలా, ఉప్పు, వేయించిన ఫూల్ మఖానా వేసి..నిమిషం వేయించి దించేయండి. ఇది వేడిగా ఉన్నప్పుడే కరకరలాడుతూ రుచిగా ఉంటుంది. తర్వాత తినాలనుకుంటే గాలి చొరబడని సీసాలో భద్రం చేయాలి.



## మునగాకు పప్పు...

**కావలసినవి :** కందిపప్పు, మునగాకు-కప్పు చొప్పున, ఉల్లి తరుగు- అరకప్పు,చింతపండు-నిమ్మకాయంత, పచ్చిమిర్చి ముక్కలు-టేబుల్ స్పూన్, ఉప్పు-రుచికి సరిపడా, పసుపు-అర చెంచా, ఎండుమిర్చి-2, కరివేపాకు-4 రెబ్బలు, వెల్లుల్లి తరుగు-ముప్పావు చెంచా, ఆవాలు, శనగ పప్పు, మినపప్పు, జీలకర్ర-చెంచా చొప్పున, ఇంగువ-అర చెంచా.

**తయారీ :** కందిపప్పు, మునగాకులను రెండు కప్పుల నీళ్ల పోసి కుక్కర్‌లో మూడు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి. ఆవిరి పోయిన తర్వాత మూత తెరిచి చారు గరిటెతో మెత్తగా మెదపాలి. దీనికి కొన్ని నీళ్లు, చింతపండు గుజ్జు, పసుపు, ఉప్పు, జోడించి ఉడికించాలి. రెండు పొంగులు వచ్చాక దించేయాలి. ఇప్పుడు ఆవాలు, శనగపప్పు, మినపప్పు,జీలకర్ర, వెల్లుల్లి, తరుగు, ఎండుమిర్చి కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేసేనత సరి. రుచికరమైన మునగాకు పప్పు రెడీ.



## ఆలూ మొరింగా సబ్జీ

**కావలసినవి :** మునగాకు-2 కప్పులు, బంగాళదుంపలు-3, ఉల్లితరుగు-పావు కప్పు, నూనె-2 టేబుల్ స్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, తరిగిన పచ్చిమిర్చి-టేబుల్ స్పూన్, వెల్లుల్లి తరుగు-చెంచా, జీలకర్ర-ఒకటిన్నర చెంచా, గరంమసాలా-అర చెంచా, కారం-ముప్పావు చెంచా, పసుపు, ఇంగువ-పావు చెంచా చొప్పున.

**తయారీ :** బంగాళదుంపలు చెక్కు తీసి, అంగుళమత ముక్కలు కోయాలి. కడాయిలో నూనె వేడయ్యాక జీలకర్ర.. అది వేగాక.. పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి తరుగు, ఇంగువ, ఉల్లిపాయ ముక్కలు ఒక్కొక్కటిగా వేయాలి. ఉల్లి దోరగా వేగిన తర్వాత బంగాళదుంప ముక్కలు, పసుపు, ఉప్పు వేసి వేయించాలి. నాలుగు నిమిషాల తర్వాత మునగాకు జతచేసి.. మధ్యమధ్యలో కలియ తిప్పుతూ ఇంకో ఆరేడు నిమిషాలు వేయించాలి. చివర్లో కారం, గరంమసాలా జోడించి కలియబెట్టి దించేస్తే సరిపోతుంది.



## మునగాకు పచ్చడి..

**కావలసినవి :** మునగాకు, కొబ్బరి తురుము-కప్పు చొప్పున, పచ్చిమిర్చి-8, అల్లం ముద్ద- చెంచా, ఉప్పు-రుచికి సరిపడా, నూనె-2 టేబుల్ స్పూన్లు, నిమ్మరసం-రెండు చెంచాలు, ఆవాలు, జీలకర్ర-చెంచా చొప్పున, కరివేపాకు-2 రెబ్బలు, ఇంగువ-పావు చెంచా,



**తయారీ :** కడాయిలో ఒక టేబుల్ స్పూన్ నూనె కాగనిచ్చి పచ్చి మిర్చి, మునగాకులను ఒక నిమిషం వేయించాలి. ఎక్కువ వేగకూడదు. చల్లారిన తర్వాత మిక్సీ జార్‌లో వేసి.. కొబ్బరి తురుము, అల్లం ముద్ద, ఉప్పు, అర కప్పు నీళ్ల జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. మిగిలిన నూనె వేడిచేసి.. ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేసి, నిమ్మరసం కలిపితే సరి.. వహ్వా అనిపించే మునగాకు పచ్చడి తయారైపోతుంది.

## పరోటా...

**కావలసినవి :** గోధుమపిండి, మునగాకు-కప్పు చొప్పున, అల్లం ముద్ద-చెంచా, ఉప్పు-రుచికి సరిపడా, జీలకర్ర, కారం, గరంమసాలా-అర చెంచా చొప్పున, వాము, పసుపు-పావు చెంచా చొప్పున, నూనె-చెంచా, నెయ్యి-2 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** మునగాకు కడిగి, పావుగంట నీళ్లలో ఉంచి, తర్వాత నీళ్ల తీసేయాలి. ఒక వెడల్పాటి పాత్రలో గోధుమపిండి, మునగాకు, అల్లం ముద్ద, ఉప్పు, జీలకర్ర, కారం, గరం మసాలా, వాము, పసుపు, నూనె వేసి కొన్ని నీళ్లతో బాగా కలపాలి. ఈ పిండిని ఒక అరగంట పక్కనుంచి, మరోసారి కలిపి.. చపాతీల కంటే కొంచెం మందంగా రొట్టెలు



# గర్వం పతనానికి తొలిమెట్టు

అంతర్వాణి

**'దేవుడు అహం కారులను** ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును' (యాకోబు 4:6), 'దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును' (1 పేతురు 5:5). ఈ వాక్యం రెండుసార్లు కొత్తనిబంధనలో పేర్కొనబడింది. ఎందుకని రెండుసార్లు ఒకేవిషయాన్ని చెప్పారంటే మనలో అహంకారం అస్సలు ఉండకూడదని అర్థం. ఒకమ్మాయి సిటీ బస్సు ఎక్కింది. ఆమె తాను దిగాల్సిన బస్టాప్‌ను బస్సు ఎక్కుతున్నప్పుడే డ్రైవర్‌కు చెప్పింది. డ్రైవర్ ముందే ఆ అమ్మాయికి ఈ బస్సు ఆ స్టాప్‌లో ఆగదు అని చెప్పాడు. అయితే ఆ అమ్మాయి డ్రైవర్‌తో కాస్త వాదనపెట్టుకుంది. ఎందుకు ఆపరు, అక్కడ స్టాప్ ఉందికదాని. అందుకు డ్రైవర్ ఏమీ అనలేదు. అయితే ఆమె తన స్టాప్ వస్తున్నప్పుడే ముందుకొచ్చింది. డ్రైవర్ ఆమెను చెవిలో ఇయర్‌బర్డ్స్ తీసి, సెల్‌ఫోన్‌ను బ్యాగులో పెట్టుకోమని చెప్పాడు. అందుకు ఆ అమ్మాయి ఆ డ్రైవర్‌తో కాస్త అహంకారంగా వాదించింది. దీంతో డ్రైవర్ ఆమె దిగాల్సిన బస్టాప్‌లో బస్‌ను ఆపలేదు. ఆమె అడిగినా ఆపలేదు. ఆ అమ్మాయిలో ఉన్న గర్వమే ఆ బస్సు ఆగకపోయేందుకు కారణమని తోటిప్రయాణికులు అనుకున్నారు. దీన్నివల్ల ఆ అమ్మాయికి అమూల్యమైన సమయం వ్యర్థమైపోయింది. ప్రయాసపెరిగింది. మనలో దాగి ఉన్న అహంకారం చాలాసార్లు మనకే అనేక నష్టాలకు గురిచేస్తుంది.



అహంకారమే కదా ఒకప్పుడు దేవుడి దూతగా ఉన్న లూసీఫర్ అపవాదిగా మారిపోయి, పాతాళలోకం, నరకాగ్నికి వారసుడిగా అయ్యాడు. సాతాను అహంకారం నేడు అనేకుల్లో ప్రవహిస్తోంది. అందుకే ఆధ్యాత్మికంగా ఎదగాల్సిందిపోయి, గర్వంతో పతనమై నరకాగ్నికి వారసులుగా జీవిస్తున్నారు. సర్వజ్ఞాని, అనంతశక్తి, సంపద, ఆధిపత్యం, మహిమాప్రభావం గల దేవాదిదేవుడు యేసుక్రీస్తు కూడా అన్నివిషయాల్లో తండ్రికి విధేయత చూపించాడు. తండ్రికి ఇష్టమైన పనులను ప్రభువు చేసాడు తప్ప, తనంతట తాను ఏదీ చేయలేదు. తండ్రికి ఏది ఇష్టమో యేసుప్రభువు దాన్నే చేశాడు. ప్రభువు అడుగుజాడల్లో మనం పయనించాలి. దేవుడు ప్రతి విశ్వాసికి ఏదో ఒక తలాంతు లేక వరం ఇస్తాడు. కొందరు బాగా దేవుడి వాక్యాన్ని బోధిస్తారు, మరికొందరు పాటలు బాగాపాడతారు, చక్కగా పని చేస్తారు. అయితే ఆ టాలెంట్‌ను బట్టి పేరు, సంపద పెరిగేసరికి మొదట ఉన్న విధేయత, దీనత్వం ఉండదు. తమలో ఉన్న టాలెంట్‌ను బట్టి దేవుడిని మహిమపరుస్తూ, అనేకులను దేవుడి మార్గంలో నడిపించేందుకు బదులుగా గర్వంతో విర్రవీగుతూ పతనమైపోతున్నారు. తగ్గించుకునే స్వభావాన్ని మనం అలవర్చుకోవాలి. 'నాశనమునకు ముందు గర్వము నడచును, పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును' (సామెతలు 16:18). మనల్ని మనం ఎంతగా తగ్గించుకుంటామో, దేవుడు మనల్ని అంతగా హెచ్చిస్తాడు.

-ఫి.వాణిపుష్ప

## చెలి చిట్కా

ఆభరణాలకు మురికి పడితే పాలిష్ పెట్టించ కూడదు. పాలిష్ పెట్టించకుండా రెండుచెమ్చాల సర్ఫ్‌పౌడర్‌ను అరగ్లాసు నీటిలో కరిగించి ఆ మిశ్రమంలో బంగారు నగలను ఒక రాత్రంతా నాననిచ్చి తెల్ల వారక బ్రష్‌తో శుభ్రపరచు కోవాలి. ఆ పిదప క్లాత్‌తో తుడిచిపెట్టకోవాలి. □

